క్లుప్తంగా

హ్యాండ్‌బాల్ పోటీలకు చాగల్లు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చాగల్లు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు పి.వీర్రాజు తెలిపారు.గురువారం ఆయన తెలిపిన వివరాల ఈ విధంగా ఉన్నాయి. ఇటీవల ఏలూరులోని కేపీడీటీ స్కూల్లో జరిగిన ఎంపిక పోటీల్లో పాఠశాల విద్యార్థులు జి.జాహ్నవి, హిమబిందు, కె.జ్ఞానేశ్వరి, నవ్య, రోహిణి ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ జె.విజయలక్ష్మిను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

40 బీరు టిన్నుల స్వాధీనం

దేవరపల్లి: నల్లజర్ల మండలం పుల్లలపాడులో సుంకం చెల్లించని 40 బీరు టిన్నులను స్వాధీనం చేసుకున్నట్టు దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ సీఐ డి.సుధ తెలిపారు. బుధవారం సాయంత్రం తనకు వచ్చిన సమాచారం మేరకు గ్రామంలో దాడులు నిర్వహించగా నాయుడు రమేష్ వద్ద సుంకం చెల్లించని 40 బీరు సీసాలను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి గురువారం కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ విధించినట్టు ఆమె తెలిపారు. దాడుల్లో ఎస్సైలు కె.శ్రీకాంత్, బి.వెంకన్నబాబు, సిబ్బంది పాల్గొన్నట్టు ఆమె తెలిపారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నల్లజర్ల: అనంతపల్లిలో బైక్ ఢీకొని రాపాక దుర్గా ప్రసాద్ కాలుకు దెబ్బ తగిలి ఇంటి వద్దే చికిత్స పొందుతున్నాడు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం మండల మానవత సంస్థ గురువారం రూ.3వేలు ఆర్థిక సాయం అందజేసింది. కార్యక్రమంలో మానవత చైర్మన్ భోగవల్లి వెంకటసుబ్బారావు, మండలశాఖ అధ్యక్షుడు ఐడీవీ అప్పారావు, గుళ్ళపూడి వెంకటరత్నం, నందం రాజేంద్ర ప్రసాద్, ఆర్.ఝాన్సీ రాణి, కుమ్మరి శ్రీను, పొట్ల దొరబాబు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు వాడపల్లి విద్యార్థులు



విద్యార్థులతో హెచ్‌ఎం యుగంధర్ తదితరులు

కొవ్వూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలకు వాడపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 27న కొవ్వూరు బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు ప్రధానోపాధ్యాయుడు బి.యుగంధర్ తెలిపారు. ఖోఖోలో ఉండ్రాజవరపు మనోజ్, పి.రూప్‌చంద్, బాలికల విభాగంలో ఎం.రాజేశ్వరీ, యజ్ఞవరపు భాగ్యశ్రీ ఎంపికయ్యారన్నారు. కబడ్డీలో ఎం.రాజేశ్వరీ, ఎ.వెంకటలక్ష్మి, వాలీబాల్‌లో ఆర్.ఇమ్మానీయేలు, త్రోబాల్‌లో వై.సంతోష్ కుమార్, షటిల్‌లో ఎస్.పవన్ శంకర్ ఎంపికైనట్టు ఆయన తెలిపారు. విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన పీఈటీ పి.రాంబాబును పలువురు అభినందించారు.

ఆనంద్ ప్రసాద్‌కు పీహెచ్‌డీ



దేవరపల్లి: స్థానిక బీహెచ్ఎ స్వార్ వీఎల్ఎం డిగ్రీ, పీజీ కళాశాల పాలనా, అకౌంట్స్ అధికారి దొడ్డిగర్ల ఆనంద్ ప్రసాద్‌కు ఇటీవల ఆంధ్రా విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేసింది. 'ఆంధ్రప్రదేశ్‌లో మార్కెటింగ్ మిశ్రమ వ్యూహాల ప్రభావంతో వేగంగా అమ్మకాలు జరిగే వినియోగ వస్తు ఉత్పత్తులపై వినియోగదారుల ప్రవర్తన' అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు పీహెచ్‌డీ లభించింది.ఆనంద్ ప్రసాద్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ చేసి, యునివర్సిటీలో మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో పీజీ చేశారు. అతనిని కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

విశ్రాంత ఉద్యోగులకు వైద్య పరీక్షలు

నల్లజర్ల: మండలంలోని రిటైర్డు ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో హియరింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నల్లజర్ల జెడ్పీ హైస్కూల్‌లో 20 మందికి గురువారం వినికిడి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్.ఎం.ఆలీఆహెబ్, ఈసీ మెంబరు ఐడీవీ అప్పారావు, ట్రెజరర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.

చెట్ల అమ్మకానికి రేపు బహిరంగ వేలం

నిడదవోలు: పట్టణంలో సబ్ ట్రెజరర్ కార్యాలయ ఆవరణలో ఉన్న చెట్ల అమ్మకానికి శనివారం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఉప ఖజానా అధికారి జి.అప్పారావు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

పేకాడుతున్న నలుగురి అరెస్టు

చాగల్లు: దారవరం శివారులో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్టు ఎస్సై సీహెచ్‌వీ రమేష్ గురువారం తెలిపారు. గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురి వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.16440 నగదు, మూడు మోటరుసైకిళ్లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రమేష్ తెలిపారు.



దేవరపల్లిలో గణపతి భారీ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



పూల రథంలో ఊరేగుతున్న గణనాథుడు



ఊరేగింపును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ

గంగమ్మ చెంతకు గణనాథుడు

- వైభవంగా వినాయకుని నిమజ్జనం
- ఉత్సాహంగా సాగిన ఊరేగింపు



పట్టణంలోని గణేషచౌక్ సెంటర్‌లో వినాయక ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: గణపతి నవరాత్ర ఉత్సవాలు ముగిశాయి. మండపాల్లోని గణేశ్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కాలువల్లోనూ, గోదావరి నదిలోనూ నిమజ్జనం చేస్తున్నారు. పట్టణంలో గణేష్‌చౌక్ సెంటర్‌లో వేంచేసియున్న శ్రీపూజా గణపతి, కుమారస్వామి వార్ల ఆలయం వద్ద గురువారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై 16 అడుగుల వినాయక విగ్రహన్ని ఉంచి వైభవంగా ఊరేగించారు. ఉత్సవ ఆలయ కమిటీ అధ్యక్షుడు కారింకి సాయిబాబు ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు వచ్చే ఏడాది మళ్లీ వస్తానంటూ గంగమ్మ చెంతకు చేరుకున్నాడు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు స్వామివానికి ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయ కొట్టి భారీ ఊరేగింపును ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడుని ఘనంగా సత్కరించారు. ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. యువత చిందులు కేరింతలు, మేళతాళాలు, ప్రత్యేక మ్యూజికల్ బ్యాండ్‌లతో ఊరేగింపు సాగింది. చినకాశి రేవులో పశ్చిమడెల్టా ప్రధాన కాలువలో విగ్రహన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు కారింకి సాయిబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మద్దిపాటి ఫణీంద్ర, కారింకి నాగేశ్వరరావు, సరిదే సత్యం, అడపా సత్యనారాయణ, ఉల్లాలి శ్రీనివాసరావు, తోలేటి కోటేశ్వరరావు, ముప్పనబోయిన గంగారావు, లంకసాని సూర్యరావు, దుళ్ల మురళి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: అన్నదేవరపేటలో వినాయక చవితి ముగింపు సందర్భంగా శోభాయాత్రను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, యూత్ ఆధ్వర్యంలో శ్రీరాముడు, లక్ష్మణుడు, హనుమంతుడు, వినాయకుడు, వేషధారణలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా బుట్టబొమ్మలు, మేళతాళలతో కోలాహలంగా నిమజ్జనాలు చేశారు. వేగేశ్వరపురంలోని వడ్డీల రామాలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఊరేగించి గోదావరిలో నిమజ్జనం చేశారు.

ఉండ్రాజవరం: వేలివెన్ను గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి గణపతిని గురువారం అంగరంగ వైభవంగా ఊరేగించారు. ముందుగా శ్రీలక్ష్మి గణపతిని ఎంపీ మార్గాని భరత్, ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు వీరికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఊరేగింపులో బ్యాండ్‌మేళాలు, కోయిడాన్స్‌లు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా కాల్పులు అందరిని ఆకట్టుకున్నాయి. స్వామి వారిని ఘనంగా ఊరేగించి నదిలో నిమజ్జనం చేశారు.

దేవరపల్లి: దేవరపల్లి మండలంలో పలు గ్రామాల్లో గణపతి నిమజ్జనాలు నిర్వహించారు. దేవరపల్లిలో దుర్గారావు ఇంటి వద్ద గల గణపతి విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించి పోలవరం కుడి కాలువలో నిమజ్జనం చేశారు. గణపతి ప్రతిమతో పాటు అయ్యప్పస్వామి, శివుడి విగ్రహాలను ప్రత్యేక వాహనాలపై ఉంచి ఊరేగించారు. బుట్టబొమ్మల ప్రదర్శన, కాళీకామాతల నృత్యాలతో ఊరేగించారు. స్థానిక శ్రీవిఘ్నేశ్వర లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని లారీపై ఉంచి ఊరేగించారు.

నిడదవోలు: పట్టణంలో నాలుగో వార్డు యాదవుల వీధిలో గణపతి నవరాత్రల ఉత్సవాల్లో భాగంగా గురువారం గణపతి విగ్రహాన్ని పశ్చిమడెల్టా ప్రధాన కాలువలో నిమజ్జనం చేశారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, మున్సిపల్ వైస్ చైర్‌సర్సన్ గంగుల వెంకటలక్ష్మి, గోపియాదవ్, గుడ్ల సతీష్, ఘంటా సావిత్రి, కట్టా నాగలక్ష్మీ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



గణపతిని దర్శించుకున్న ఎంపీ భరత్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



ఆకట్టుకున్న వేషధారణలు



అన్నదేవరపేటలో గుర్రాల బండి వాహనంపై ఊరేగిస్తున్న గణేశుడు

మంత్రికి కృతజ్ఞతలు



మంత్రి వనితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పుప్పాల

తాళ్లపూడి: ఇటీవల కనీస వేతన సలహా మండల సభ్యులుగా నియమితులైన రావూరుపాడుకు చెందిన పుప్పాల వెంకటరావు గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనితను మర్యాద పూర్వకంగా కలిశారు. పదవి రావడానికి సహకరించిన మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు.

2న మెగా రక్తదాన శిబిరం

తాళ్లపూడి: వచ్చే నెల 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు మానవత సంస్థ గౌరవాధ్యక్షుడు సింహాద్రి జనార్దనరావు అన్నారు. తాళ్లపూడిలోని సొలస దమయంతి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ప్రెస్‌క్లబ్, మానవత, నందన ఫౌండేషన్, జనహిత సేవా సమితి, దేవోక్తి సోషల్‌సర్వీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ సెంటర్ వారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రక్తదాన శిబిరం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పోస్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో జె.వెంకటేశ్వరరావు, దేవరపల్లి రవి, జి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

తాడిపర్రు సొసైటీ నికర లాభం రూ.10 లక్షలు

ఉండ్రాజవరం: తాడిపర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఈ ఆర్థిక సంవత్సరానికి గాను వంద శాతం రుణాలు వసూలు చేసినట్టు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ అక్కిన రామకృష్ణ తెలిపారు. మండలంలో తాడిపర్రుసొసైటీలో గురువారం ఆయన అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో చైర్మన్ మాట్లాడుతూ 2022–23 సంవత్సరానికి ఆడిట్ రిపోర్ట్ ప్రకారం స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు రూ. 10 కోట్లతో పాటు, సుమారు రూ.2 కోట్లతో ఎరువులు, వ్యాపారం నిర్వహించగా రూ.9.77 లక్షల నికర లాభం ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటి సభ్యులు జి.వెంకటేశ్వరరావు, ఆడపా చిన్న శ్రీనివాసు, సీఈవో కరుటూరి సత్యనారాయణ, తాడిపర్రు, వెలగదుర్రు గ్రామాల రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా విలేజ్ క్లినిక్‌లు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



కాటకోటేశ్వరంలో భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, పార్టీ శ్రేణులు

నిడదవోలు రూరల్: పల్లెల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. కాటకోటేశ్వరం గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేజ్ క్లినిక్‌ల ద్వారా 12 రకాల వైద్యసేవలతో పాటు 14 వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారన్నారు. ఎంఎల్‌హెచ్‌పీతో నిరంతరం అందుబాటులో ఉంటారని, స్థానిక పీహెచ్‌సీ వైద్యుల పర్యవేక్షణలో ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలందిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీటీసీ సభ్యుడు పెనుగుర్తి రాము, సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు గుంటుపల్లి రామచంద్రరావు, కార్యదర్శి కోసూరి అప్పారావు, నాయకులు పోలిరెడ్డి శివరామకృష్ణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- ఉనకరమిల్లిలో మూడోరోజు గడపగడపకూ మన ప్రభుత్వం



ఉనకరమిల్లిలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని కాటకోటేశ్వరం, ఉనకరమిల్లి గ్రామాల్లో గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమాన్ని మూడోరోజు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి రామచంద్రరావు, కోసూరి అప్పారావు, పోలిరెడ్డి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామంలో నాలుగున్నరేళ్లుగా చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి సంక్షేమ పథకాలతో అందిన లబ్ధి వివరాల బుక్‌లెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు, సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి కృష్ణమూర్తి, యాళ్ల రామారావు, ఎంపీటీసీ సభ్యుడు పెనుగుర్తి రాము, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, పార్టీ నాయకులు కారింకి సూర్యచంద్రం, రేలంగి వెంకటేశ్వరరావు, కారింకి సత్యనారాయణ, ఉల్లి పోశి హరిశ్చంద్రప్రసాద్, గుంటుపల్లి శివ, మనోహర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఉండ్రాజవరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (ఆధునిక ల్యాబ్) భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శంకుస్థాపన చేసి శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, మండల జేసీఎస్ చైర్మన్ కఠారి సిద్ధార్థరాజు, సర్పంచ్ మెండే వెంకట్రావు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పామాయిల్ గెలల కోత కార్మికుల రక్షణకు చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం విజయప్రసాద్

దేవరపల్లి: పామాయిల్ గెలల కోత కార్మికులకు పరిశ్రమ రక్షణ చర్యలు తీసుకుని పరికరాలు అందజేస్తున్నట్టు దేవరపల్లి మండలం యర్నగూడెం వద్ద గల 3ఎఫ్ ఆయిల్‌పామ్ పరిశ్రమ జీఎం విజయ ప్రసాద్ తెలిపారు. గ్రామంలోని శ్రీకాకోళపు శ్రీమన్నారాయణమూర్తి పామాయిల్ తోటలో గురువారం ఏర్పాటు చేసిన కార్మికుల ఆత్మీయ సమావేశంలో సీఎం విజయప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులందరికీ ప్రమాద బీమాను కంపెనీ చేయించినట్టు ఆయన తెలిపారు. త్వరలో గమ్‌షూస్, టీ షర్టులు అందజేస్తామని ఆయన చెప్పారు. కార్మికులతో కమిటీ ఏర్పాటు చేస్తామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. పామాయిల్ అభ్యుదయ రైతు పోతుల వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ పామాయిల్ పరిశ్రమను రక్షించుకోవాలంటే కార్మికులు, రైతులు సమన్వయంతో పని చేసి నాణ్యమైన గెలలను కోసి ఉత్పత్తి చేస్తే పరిశ్రమతోపాటు రైతులు, కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు గద్దే విజయ్, యండ్లపల్లి బాబూ సురేంద్రప్రసాద్, పలువురు రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

పొలంలో రైతులకు పాఠాలు

- మేలైన వ్యవసాయ ఉత్పత్తులపై రైతులకు శిక్షణ
- నూతన పద్ధతులపై అవగాహన
- మండలంలో 14 వారాల పాటు పొలంబడి కార్యక్రమం



పొలంబడి కార్యక్రమంలో వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ జేడీ మాధవరావు

నల్లజర్ల: అక్కడ రైతులే విద్యార్థులు.. వ్యవసాయాధికారులే ఉపాధ్యాయులు. పచ్చని పొలాల మధ్య మేలైన వ్యవసాయ ఉత్పత్తులపై పాఠాలు బోధిస్తున్నారు. వ్యవసాయం లాభసాటి కావాలని ప్రభుత్వం ఈ పొలంబడి కార్యక్రమాలను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయిలో 14 వారాల పాటు శాస్త్రీయ, సాంకేతిక సాగు నేర్పే పొలంబడులు ఎంతగానో దోహద పడుతున్నాయి. విత్తనాలు విత్తే దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు 14 వారాల పాటు రైతులకు పొలంబడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 10 హెక్టార్ల పరిధిలో 30 నుంచి 40 మంది రైతులతోపాటు గ్రామ వ్యవసాయ సహాయకులకు ప్రయోగాత్మకంగా అవగాహన కలిగిస్తున్నారు. సాగుకు అవసరమైన విత్తనాలు, జీవన ఎరువులు, మందులను ఉచితంగా అందిస్తున్నారు. వరిలో వచ్చే చీడపీడలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు వివరిస్తున్నారు. పొలంబడిలో నేర్చుకున్న విషయాలను రైతులు గ్రామస్తులకు వివరిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చునని రుజువు చేస్తున్నారు. నారు మడి ప్రారంభం నుంచి పంట చేతికొచ్చే వరకూ వ్యవసాయ సహాయకులు రైతులకు తోడుగా ఉండి శిక్షణ ఇస్తున్నారు. మండలంలో 10,186 మంది రైతులు ఉండగా 35275 ఎకరాల్లో సాగు జరుగుతోంది.

కొవ్వూరు వ్యవసాయశాఖ సబ్‌డివిజన్‌లో నల్లజర్ల మండలం అనంతపల్లిలో ఈ పొలంబడి కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ జేడీ ఎస్.మాధవరావు ప్రారంభించారు. కొవ్వూరు ఏడీఏ టి.చంద్రశేఖర్, డీఆర్‌సీ ఏడీఏ జ్యోతిర్మయి, ఏఓ వెంకన్నబాబు, మండల వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ హాజరయ్యారు. తొమ్మిదో వారం జరుగుతున్న ఈ పొలంబడిలో అధికారులు, రైతులు, వ్యవసాయ సహాయకులు ప్రతి వారం పర్యవేక్షిస్తున్నారు. పంటపై మిత్ర, శత్రుపురుగులను గుర్తించి, దానికి అనుగుణంగా ఎరువులు వాడుతూ ఆరోగ్య పంటను పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విధానం వల్ల గత రబీసీజన్‌లో రైతులు ఎకరానికి 45 నుంచి 50 బస్తాల వరకు దిగుబడులు సాధించారు. ఈఖరీఫ్ సీజన్‌లో కూడ పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి కమల్‌రాజ్ ఆధ్వర్యంలో పటిష్టంగా అమలు చేస్తున్నారు.

దిగుబడి పెంచేలా..



రైతులు అధిక దిగుబడి పొందేందుకు అధికారులు పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతివారం పలు విషయాలను రైతులకు వివరిస్తున్నాం. మేము నూతన పద్ధతులను తెలుసుకొని రైతులకు చెబుతున్నాం. యాంత్రీకరణ సాగుపై కూడా శిక్షణ ఇస్తున్నాం. పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నాం.

– పామర్తి దుర్గా సురేష్, వ్యవసాయ సహాయకులు, అనుమునిలంక

రైతుల ఆసక్తి



ప్రతి బుధవారం అనంతపల్లిలో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమానికి రైతులు శ్రద్ధగా వస్తున్నారు. గత రబీ సీజన్‌లో ఇచ్చిన శిక్షణ రైతులకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ ఏడాది వారంతా అదే విధానాలు కొనసాగిస్తున్నారు. తద్వారా పంటలను సంరక్షించుకుంటున్నారు. రబీలో 50 బస్తాల వరకు దిగుబడి వచ్చింది. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో నూతన విధానాలు అవలంబిస్తున్నారు.

– డి.జాన్ పాల్, వ్యవసాయ సహాయకులు.అనంతపల్లి –1

అందరినీ అప్రమత్తం చేసి..



వ్యవసాయంలో రైతులు ఎన్నో ప్రతికూలతలు ఎదుర్కొంటున్నారు. పంటలసాగులో ఎదురవుతున్న సమస్యలు అధికమించి వారిని లాభాల బాటలో నడిపించాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. గ్రామంలో అత్యధికంగా సాగయ్యే పంటల ఆధారంగా పొలంబడి క్షేత్రాన్ని ఎంపిక చేసి, శిక్షణ ఇస్తున్నాం. కొత్త యాజమాన్య పద్ధతులు వివరించి, అధిక దిగుబడి పొందేలా రైతులను అప్రమత్తం చేస్తున్నాం.

– టి.హేమంత్, వ్యవసాయ సహాయకులు, తెలికిచెర్ల

జాషువాకు ఘన నివాళి



జాషువా విగ్రహానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

కొవ్వూరు: సమాజంలో సామాజిక రుగ్మతలు, అసమానతలపై తన కలం ద్వారా జయించిన మహానీయుడు గుర్రం జాషువా అని వక్తలు కొనియాడారు. పట్టణంలో ఎల్ఐసీ కార్యాలయం జంక్షన్ వద్ద ఉన్న జాషువా 129వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గబ్బిలం, పిరదౌసి తదితర 36 రచనాలు చేశారని అన్నారు. కవులూరి సూర్యచంద్రం, బొల్లిపో మధు, కొడమంచిలి సత్యనారాయణ, డి.రాధాకృష్ణ, ప్రకాష్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిడదవోలు డివిజన్
90102 34548 (కొవ్వూరు)
90100 51493 (నిడదవోలు)
90100 68395 (గోపాలపురం)
Office mail : tpgadvt@gmail.com